www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 27, అక్టోబర్ 2024 | పేజీలు: 04



# ఖానాపురంలో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 26:

తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూపతి ఎల్ల గౌడ్, మాచర్ల రమేష్, బచ్చలి ఏలయ్య, వారితో పాటు 25మంది శనివారం ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ.. ఏ ఎన్నికలు వచ్చినా గెలిచేది నిలి చేది కాంగ్రెస్ పార్టీనే నన్నారు. రాబోయే ఎన్నికలలో ఐక్యతతో కలిసి పనిచేసే కాంగ్రెస్ పార్టీని భారీ మెజా ర్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మిగతా 2లో..






# జర్నలిస్టుల ఇండ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ హామీ

నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి:

తెలంగాణ పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని శనివారం శేరిలింగంపల్లి మండల జర్నలిస్టులు కలిశారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి జర్నలిస్టు నాయకులతో కలిసి ఎమ్మెల్యేను కలిసిన జర్నలిస్టులు తమ ఇళ్ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే గాంధీకి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే గాంధీ సహకారంతో గతంలో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో కేటాయించిన 1 ఎకరం స్థలంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, ఈ స్థలం పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో మరో 1ఎకరా స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంజూరీ చేసే విధంగా ఎమ్మెల్యే గాంధీ చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విఠల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో సమావేశమై ఇళ్ల నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా శేరిలింగంపల్లిలో జర్నలిస్టులుగా పనిచేస్తూ సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టుల కోసం ఎమ్మెల్యే గాంధీ సహకారంతో చందానగర్ లోని సర్వే నెంబర్ 174లో 1 ఎకరం భూమిని ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన భూమిలో ఎమ్మెల్యే గాంధీ చేతుల మీదుగా గతంలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన మిగతా 2లో..



# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అచ్చంపేటలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు
- దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం కొనుగోలు..
- వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం
- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

2లో..



# ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- అచ్చంపేటలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు
- దళారీ వ్యవస్థ లేకుండా ధాన్యం కొనుగోలు..
- వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తాం
- కొనుగోలు కేంద్రం ప్రారంభోత్స వంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)- ఆర్.భరత్ అక్టోబర్ 26:** బల్మూర్ మండల కేంద్రంలో ఐకెపి కేంద్రాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ఐకెపి కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది రైతులందరూ కూడా ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రైతులు దళారి వ్యవస్థ నమ్మి మోసపోవద్దు అని ఉద్దేశంతోనే ప్రభుత్వం ఐకెపి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనది.రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది.. రైతులందరికీ ఏకకాలంలో ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేయడం మైనది రుణమాఫీ కానీ కొందరు రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు కొన్ని సాం కేతిక కారణాలవల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదు వారందరి సమస్యలు కూడా సంబంధిత వ్యవ సాయ శాఖ అధికారులు వివరాలు సేకరించడమైనది త్వరలోనే వారందరి కూడా వారి ఖాతాల్లో రుణమాఫీ జమ కావడం జరుగుతుంది. ఈ సీజన్లో కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపో యిన రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.గతంలో వర్షాలు దాటికి పంట నష్టం జరిగినా ప్రభుత్వం ఒక్క పైసా కూడా కేటాయించక రైతులను మోసం చేసింది.రైతులందరూ ఈ యొక్క కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం అచ్చంపేటలో సిసిఐ ద్వారా పత్తి కొను గోలు కేంద్రం ఏర్పాటు చేస్తాము అన్నారు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ఈరోజు జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఐకెపి అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఖానపురంలో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

(మొదటిపేజీ తరువాయి..)

నాయకులు పాత కొత్త లేకుం డా కలిసి పార్టీ బలోపేతం కోసం పని చెయ్యాలని యశస్విని రెడ్డి పిలుపు నిచ్చారు.. రాబోయే రోజుల్లో పాలకుర్తిలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు దక్కకుండా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



## జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణానికి పూర్తి సహకారం

(మొదటిపేజీ తరువాయి..)

విషయాన్ని గుర్తుచేశారు. జర్నలిస్టుల ఇళ్ల కోసం కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని, భూమి కేటా యింపులో ముందుండి మంజూరు చేయించిన ఎమ్మెల్యే గాంధీ ఇళ్ల నిర్మాణంలో సైతం సహకరించాలని కోరారు. శేరిలింగంపల్లిలో జర్నలిస్టుల సంఖ్య ఎక్కువగా ఉన్న కారణంగా పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లో ఉన్న మరో 1 ఎకరా స్థలాన్ని మంజూరు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు చందానగర్ లో కేటాయించిన భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని తెలిపారు. చందానగర్ సర్వే నెంబర్ 152లో 1 ఎకరా స్థలం మంజూరు కోసం తాను గతంలో హామీ ఇచ్చానని, సదరు స్థలం జర్నలిస్టుల హౌసింగ్ కోసం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. శేరిలింగంపల్లి మండల జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేసేందుకు తాను జర్నలిస్టులకు అండగా ఉంటానని, సమిష్టి కృషితో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుందామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, మండల పరిధిలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.








## పోలీసు అమరుల త్యాగాలు గుర్తుగానే పోలీస్ ఫ్లాగ్ డే..

- ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి




**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబరు 26:** ఫ్లాగ్ డే వారోత్సవాలలో భాగంగా శనివారం తొర్రూరు పోలీస్ స్టేషన్ లో డబుల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ క్రీడలలలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవలను నిర్వహించడం చాలా ఆనందకరమని అన్నారు. అనంతరం బ్యాడ్మింటన్ షటిల్ ఆట ఎమ్మెల్యే అడి గేమ్స్ మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఉమామహేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.9,90,285

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ అక్టోబర్ 26:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం శ్రీశైల ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం రంగాపురం గ్రామంలో ఆలయం హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. 6నెలల 23రోజులకు గాను హుండీ ఆదాయం రూ.9లక్షల 90వేల 285 భక్తుల ద్వారా ఆదాయం లభించిందని ఆలయ ఈవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థానం పాలకమండలి చైర్మన్ బిరమాధవ రెడ్డి , పర్యవేక్షకులు నాగర్ కర్నూలు జిల్లా వెంకటేశ్వరమ్మ, కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

### -కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ ల సమీక్షలో ఎస్పి రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**

నేరాలకు పాల్పడే నిందితులకు కోర్టుల్లో కఠిన శిక్షలు పడేలా కోర్టు కానిస్టేబుల్ లు కృషి చేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షల శాతాన్ని పెంచడంతోపాటు తప్పు చేసిన నిందితులకు కఠిన శిక్ష పడేలా కృషి చేస్తేనే పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం మరింత గౌరవం జరుగుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి వివిధ పోలీసు స్టేషన్ల కోర్టు కానిస్టేబుల్ లతో సమాచారాన్ని సేకరించారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులు, కోర్టు క్యాలెండర్, పెండింగ్ కేసులపై నాన్ బెయిలబుల్ వారెంట్స్ తదితర వాటిని సమీక్షించారు. కేసు ట్రయల్స్ లలో సీడీలను నమోదు చేసుకోవాలని బాధితులకు సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని సూచించారు. నిందితులకు కఠిన శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని అందుకు అనుగుణంగా కేసులు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో డిఎస్పి వెంకటేశ్వరరావు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై శివకుమార్, డిసిఆర్బి ఎస్ఐ రవి ప్రకాష్, జిల్లా కోర్టు లైసెన్ హెడ్ కానిస్టేబుల్ సత్యం తదితరులు పాల్గొన్నారు.





## 12వ వార్డులో హైమాక్స్ లైట్లను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్)అక్టోబర్ :26**

సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు ప్రజల కోరిక మేరకు వార్డు జంక్షన్ల దగ్గర ఎక్కువగా చీకటి ఉన్నందువలన వార్డు ప్రజలు పులి మామిడి రాజును సంప్రదించారు. వార్డు ప్రజల కోరిక మేరకు వెంటనే మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులనుండి ఈశ్వర్ మందిర్ బైపాస్ రోడ్డు వద్ద మరియు ఉషాకిరణ్ యూత్ జంక్షన్ వద్ద రెండు నూతన ఐమాక్స్ లైట్లను వేయించి వాటిని ఈరోజు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ప్రారంభించడానికి విచ్చేసిన పులిమామిడి రాజును మహేశ్వర్ స్వామి పంతులు వేదమంత్రాలతో స్వాగతించారు. తదుపరి బిల్లకంటి శ్రీనివాస్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంత చక్కటి లైటింగ్ను ఏర్పాటు చేయించిన సందర్భంగా వార్డు ప్రజలు చాలా సంతోషాన్ని వక్తపరుస్తూ వార్డు ప్రజలందరి పక్షాన పులిమామిడి రాజుకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు నీలి శ్రీనివాస్ నీలి జగన్నాథం, అంజయ్య, శ్రీనివాస్, నెల్లి కృష్ణ, బిల్లకంటి శ్రీనివాస్ గౌడ్, నాగిషెట్టి, సిహెచ్.రవి, చీలం సురేష్, అనిల్, సతీష్, వెంకట్, శివ, ప్రతాప్ గౌడ్, బాంచ సతీష్, మాలె శ్రీను, మాణిక్యం, పరమదాసు, బాంచ లక్ష్మయ్య, నీలి వెంకటేశం మరియు ఉషాకిరణ్ యూత్ సభ్యులు మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, మునిపల్లి రమేష్, అఖిల్ , మనోజ్ , నరేష్ , మనోజ్ , ఫయాజ్, అజీమ్, నిస్సార్, ఇలియాస్, అజాస్, నసిర్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## అమరవీరులను స్మరించుకుంటూ ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 26**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈరోజు మహబూబాబాద్ శనిగపురం వద్ద మైదానంలో పోలీస్ శాఖపరమైన క్రికెట్ టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రారంభించడం జరిగింది. ఈరోజు తొర్రుర్ సబ్ డివిజన్ పోలీస్ టీం పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఏ.ఆర్ టీం మధ్యలో అట కొనసాగింది.మొదట బాటింగ్ ఎంచుకున్నా తొర్రుర్ టీం 10 ఓవర్లకు 65 పరుగులు తీయగా ఏ.ఆర్ టీం 68 పరుగులు తీసి విజయం సాధించింది. రేపు ఉదయం మిగతా టీమ్స్ మధ్యలో క్రికెట్ ఉంటుందని గెలిచిన వారు ఫైనల్స్ ఆడటం జరిగితుందని ఎస్పీ తెలిపారు.అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరించుకుంటూ పోలీస్ శాఖ పరంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అన్నారు.

## జీ.పీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా పోరాడి సాధించుకుందాం



### జీ.పీ. ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం ఎల్లయ్య.

### గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ తొర్రూరు మండల నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 26**

గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమస్యలను సంఘటితంగా ఉండి సాధించుకుందామని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు అనుబంధం) జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం ఎల్లయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని.. మండల అధ్యక్షులుగా నకరకంటి మధు, ఉపాధ్యక్షులుగా సంకినేని ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ యాకన్న, కోశాధికారిగా ధర్మారపు శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలుగా దంతాలపల్లి నరసయ్య, మంద రమేష్, మహిళా కన్వీనర్ గా ధర్మారపు వెంకటమ్మ లను నియమించినట్లు ఎల్లయ్య తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు తొర్రూరు మండల కన్వీనర్ జమ్ముల శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్మికులు వెంపటి యాకయ్య,జి వెంకన్న, డీ.మహేందర్ ఎం.బాలకృష్ణ, మంద యాకన్న, బండ యాకన్న, ధర్మారపు వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు...

## సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 26**



సమాచార హక్కు చట్టం ప్రాథమిక లక్ష్యం పౌరులకు సాధికారత కల్పించడంలో దోహదపడుతుంది అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు.శుక్రవారం నాడు అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ సమాచార హక్కు చట్టం రక్షణ సమితి -2005 లోగోను రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉప అధ్యక్షులుఎమ్. లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పనిలో పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు.అవినీతిని అరికట్టడం ప్రజాస్వామ్యం నిజమైన అర్థంలో ప్రజల కోసం పనిచేసేలా చేయడం అని పాలనా సాధనాలపై అవసరమైన నిఘా ఉంచడానికి పాలించిన వారికి ప్రభుత్వం మరింత జవాబుదారీగా ఉండేలా మెరుగ్గా అమర్చబడి ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యకలాపాల గురించి పౌరులకు తెలియజేయడానికి ఈ చట్టం ఒక పెద్ద అడుగు అని పౌరులకు సమాచార ప్రాప్తిని పొందేందుకు చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా పని చెయ్యాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి జి ఆనంద్ కార్యనిర్వాహకులు ఏ.ప్రకాష్ సుకుమార్ ఖాజా మైనోద్దీన్ కే గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చూడాలి

### పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

### బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పారెడ్డి

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ కంటోన్మెంట్ అక్టోబర్ 26:**



పార్టీ ఆదేశాల మేరకు ఓల్డ్ బోయిన్ పల్లి లో డివిజన్ లోని బిజెపి పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నామని, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని డివిజన్ అధ్యక్షుడు రాజముత్తుల సంతోష్ గౌడ్, ఏనుగుల తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టిన పార్టీ సభ్యత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శిల్పారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కేంద్ర సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందే విధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల పనిచేయాలని తెలిపారు. పార్టీ సభ్యత్వంలో దేశంలోనే బిజెపి పార్టీ అగ్రస్థానంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు పప్పు పటేల్, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి, అమర్ గౌడ్, సాయి, రమేష్, మనోజ్, సాయి, రవి గౌడ్, రాజు గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రిడేషన్ విధానాల కమిటీలో దళిత జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

**- దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకుడు అధ్యక్షులు కాశపోగు జాన్**



**జోగులాంబ గద్వాల (నేటి ఫోకస్ న్యూస్ ప్రతి నిధి అక్టోబర్ 26) :**

జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో 1395 ను సవరించి దళిత జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. డేవిడ్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు, దళిత జర్నలిస్ట్ సంఘాలకు మంచి గుర్తింపుని చ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత జర్నలిస్ట్ సంఘాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల పార్టీ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలోకి రావడంతో సీఎం రేవంత్ రెడ్డి దళిత జర్నలిస్ట్ సంఘాలపై పునరాలోచన చేయాలని కోరారు. 2 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ఇద్దరిని, బీసీ, మైనార్టీ లను మాత్రమే అక్రిడేషన్ విధివిధానాల కమిటీలో ప్రాతినిధ్యం ఇచ్చారని వాపోయారు. 24 శాతం ఉన్న దళిత జర్నలిస్టు సంఘాలకు అక్రిడేషన్ కమిటీలో ఒక్కరికి అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు.

ఈ విషయంపై రాష్ట్రంలోని దళిత జర్నలిస్ట్ సంఘాలు ఏకమై అక్రిడేషన్ విధివిధానాల కమిటీలో స్థానం సంపాదించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.



# వందేళ్ళ ఉస్మానియా చరిత్రలో మాదిగ వైస్ ఛాన్సలర్ నియామకం

**ఈ అవకాశం మరో వందేళ్ళ చరిత్ర కలిగేలా ఉండాలి**

**వైస్ ఛాన్సలర్ ఘనంగా సన్మానించిన ఇటుక రాజు మాదిగ టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అక్టోబర్ 26:**

వందేళ్ళ ఉస్మానియా చరిత్రలో నూతన శకానికి నాంది పలుకుతూ మొట్టమొదటి మాదిగ వైస్ ఛాన్సలర్ గా నియమితులైన ప్రొఫెసర్ యం. కుమార్ ను, టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటుక రాజు మాదిగ మాట్లాడతూ.... ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలోనే అత్యుత్తమమైన పరిపాలనందించి, ఉత్తమమైన పరిపాలకుడిగా పేరుగాంచాలని అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకునే విధంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్టను పెంచాలని ఆకాంక్షించారు. మేధావి, అద్భుతమైన పరిపాలన దక్షకుడు, సాంకేతిక పరిజ్ఞానం మీద సమగ్రమైన అవగాహన ఉన్న వ్యక్తి ప్రొఫెసర్ యం. కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్స్ లర్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, వారి కార్యాలయంలో ఇటుక రాజు మాదిగ కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

పేద ప్రజల ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, అహర్నిశలు ఉప్పల్ అభివృద్ధి కోసం శ్రమిస్తున్న, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాచారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశ్వద్ధామ రెడ్డి, బండారి రఘు, హెచ్ ఆర్ మోహన్, నూతలకంటి రాజు, కృష్ణ యాదవ్, రవీందర్ రెడ్డి, కూమార్ పాల్గొన్నారు.

**అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం**

# సంయుక్త కార్యదర్శిగా వర్కాల మహేష్ యాదవ్



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

నాచారం డివిజన్ కి చెందిన వర్కాల మహేష్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. యాదాద్రి యాదవ్ భవన్ భూమి పూజ అనంతరం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, యువజన విభాగం అధ్యక్షులు గోర్ల యశ్వంత్ రాజు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాగం నరేందర్ యాదవ్, దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బొంతు శ్రీదేవి యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల హక్కులను కాపాడుతాం

**తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 26**



విద్యుత్ కార్మికుల హక్కుల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఐఎన్టియుసి టిఎస్ ఈఈ -327 డివిజన్ అధ్యక్షులు ఎస్కే పాషా, ప్రధాన కార్యదర్శి కె . వీర సోములు అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో ఐఎన్ టీ యూ సీ (టిఎస్ ఈఈ -327) యూనియన్ వార్షికోత్సవం నిర్వహించారు. 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు అండగా ఐఎన్టియుసి ఉంటుందని అన్నారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో అన్ మ్యాన్డ్ కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సంఘం అండగా నిలుస్తుందన్నారు.వారికి నైపుణ్యం ఆధారంగా వేతనాలు మంజూరు చేయించడంలో సంఘం పాత్ర ఎనలేనిదన్నారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికై సంస్థ ఉన్నత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సంఘ కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక సంఘాల నాయకులు ఐఎన్టీయూసీలో చేరుతున్నారని తెలిపారు. విద్యుత్ కార్మికుల సంక్షేమమే ఎజెండాగా టీస్ ఈ ఈ-327 పనిచేస్తుందన్నారు. ఐ ఎన్ టి యు సి సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డి నాయకత్వంలో విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి మధు, నాయకులు యాకూబ్, ధరావత్ సికిందర్, నాగరాజు, సునీల్, రవికుమార్, బోజాలు, నరసయ్య, జహంగీర్, ఖాజాబీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.